క్లుప్తంగా

వీరాంజనేయస్వామిని దర్శించుకున్న మేజిస్ట్రేట్

మేడూరు(గంపలగూడెం): మేడూరు శ్రీ వీరాంజనేయస్వామిని తిరువూరు మేజిస్ట్రేట్ మోతీలాల్ కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఆయన్ను ఆలయ ప్రధాన అర్చకులు కోమండూరి రామచంద్రచార్యులు సాదరంగా ఆహ్వానించారు. ప్రత్యేక పూజలో పాల్గొన్న అనంతరం మేజిస్ట్రేట్‌ను అర్చకులు ఆశీర్వదించి ప్రసాదం, స్వామి చిత్ర పటం అందజేశారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పొందుగల(మైలవరం): గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి తెలిపారు. మైలవరం మండలం పొందుగల గ్రామంలో తడి, పొడి చెత్త బుట్టలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కోటమ్మ, మాజీ సర్పంచ్ డొంకెన చలపతిరావు పాల్గొన్నారు.

11న హుండీల కానుకల లెక్కింపు

మేడూరు(గంపలగూడెం): మేడూరు వీరాంజనేయ స్వామి ఆలయంలో భక్తులు హుండీలలో వేసిన కానుకలను ఈనెల 11వ తేదీన ఉదయం 10 గంటలకు లెక్కించనున్నట్లు ఆలయ మేనేజర్ జే వెంకటేశ్వరరావు తెలిపారు. గడచిన మూడు నెలల పదిహేను రోజులుగా భక్తులు హుండీలలో వేసిన నగదు ఈ విడత లెక్కిస్తామని పేర్కొన్నారు.

గొప్ప దార్శనికుడు వైఎస్సార్

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం స్థిరమైన నిర్ణయాలు తీసుకుని పాలన సాగించిన గొప్ప దార్శనికుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని పలువురు ప్రజాప్రతినిధులు కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి సందర్భంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో ఆయన అభిమానులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం అన్నదానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. జోహార్ వైఎస్సార్ అంటూ ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా నివాళులర్పించారు.



తిరువూరు నియోజకవర్గ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి, నాయకులు



నూజివీడులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు



నూజివీడు బాపూనగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు



చాట్రాయిలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న దేశిరెడ్డి



ఆగిరిపల్లిలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నూజివీడు: వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 108, రుణమాఫీ తదితర పథకాలతో రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పులకు నాంది పలికిన గొప్ప నాయకుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా పట్టణంలోని బాపూనగర్, చిన్నగాంధీబొమ్మ సెంటర్, ఆర్టీసీ బస్టాండ్‌లో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు శనివారం పూలమాల వేసి నివాళులర్పించడంతో పాటు కేక్‌లను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ వైఎస్సార్ హయాంలో నూజివీడులో రూ.1,100 కోట్లతో ట్రిపుల్ ఐటీని, రూ.66 కోట్లతో కృష్ణా జలాల మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేశారన్నారు. జిల్లాలోనే అతిపెద్దదైన ఎమ్మార్ అప్పారావు కాలనీని ఏర్పాటు చేసి నాలుగు వేల మంది పేదలకు నివేశన స్థలాలన ఇచ్చామన్నారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మురళీకృష్ణ, లాం ప్రసాదరావు, వైస్ చైర్మన్‌లు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు రాము పాల్గొన్నారు.

చాట్రాయిలో..

చాట్రాయి: మండలంలోని అన్ని గ్రామాల్లో దివంగత వైఎస్సార్ జయంతి కార్యక్రమాలను శనివారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను కాపాడదామని ఏపీ కో-ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, జగన్మోహనరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ప్రసాదు బాబు, పీఏసీఎస్ చైర్మన్ బాబ్జి పాల్గొన్నారు.

పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్సార్

తిరువూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి లేకపోయినా ఆయన ప్రవేశపెట్టిన పలు పథకాలతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా తిరువూరు నియోజకవర్గ కార్యాలయంలో ఆయన విగ్రహానికి శనివారం పూలమాలలు వేసిన ఎమ్మెల్యే, పలువురు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేయడం ఆయన దార్శనికతకు నిదర్శనమన్నారు. తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ కస్తూరిబాయి, ఎంపీపీ భారతి, జెడ్పీటీసీ సభ్యుడు రామచంద్రారెడ్డి, ఏఎంసీ చైర్మన్ నాగనర్సిరెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ విజయలక్ష్మి, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

తిరువూరురూరల్‌లో..

తిరువూరురూరల్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమాలు తిరువూరు మండలంలో శనివారం నిర్వహించారు. మల్లేలలో ఎమ్మెల్యే రక్షణనిధి, పీఏసీఎస్ చైర్మన్ కలకొండ రవికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు రామచంద్రారెడ్డి, మునుకుళ్ల సొసైటీ సెంటర్లోని వైఎస్సార్ విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ నాగనర్సిరెడ్డి నివాళులర్పించారు.

గంపలగూడెంలో..

గంపలగూడెం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు కొత్తగుండ్ల నరసింహారావు, జిల్లా కమిటీ సభ్యులు నరసారెడ్డి, ఉమామహేశ్వరరావు, చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

మైలవరంలో..

మైలవరం: ప్రజల గుండెల్లో తను ప్రవేశ పెట్టిన పథకాల ద్వారా చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ జయంతి నాయకుల అధ్వర్యంలో శనివారం నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. స్థానిక ఎల్‌హెచ్ కాంప్లెక్స్ వద్ద నిర్వహించిన వైఎస్సార్ సీపీ రైతు విభాగం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గంగాధరరావు, మండల, పట్టణ అధ్యక్షులు జీ వెంకట్రావు, పాలా నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలో..

ఆగిరిపల్లి(నూజివీడు): ఆగిరిపల్లి బస్టాండు సెంటర్‌లో శనివారం వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నరసింహారావు, జెడ్పీటీసీ సభ్యుడు వీరబాబు, మండల నాయ కుడు హరిబాబు వైఎస్ చిత్రపటానికి నివాళులర్పించారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: వైఎస్సార్ జయంతి వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలో వైఎస్సార్ విగ్రహానికి, ఎంపీపీ పాలడుగు జోత్స్న, మండల కన్వీనర్ బొంతా సాంబశివారావు తదితరులు నివాళ్లర్పించి కేక్ కట్ చేశారు. బీసీ నాయకులు ఎన్.శివశంకరరావు, పీఏసీఎస్ చైర్మన్ మునగాల శివారెడ్డి, లంకె అంకమోహనరావు, పాలడుగు దుర్గాప్రసాద్, చిన్నయ్య, ప్రకాష్, దివాకర్ పాల్గొన్నారు. కొండపల్లి బీకాలనీలో పట్టణ కన్వీనర్ మిక్కిలి శరభయ్య, ఎంఏ బేగ్, గురువయ్య, వార్డు కౌన్సిలర్లు ఎం.శ్రీను, అడపా వెంకయ్యనాయుడు, నాగరాజకుమారి, బ్రహ్మాజీ, వంగవీటి రాజేశ్వరరావు, కుమ్మరి నాగరాజు, శ్రీను తదితరులు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. బట్టరాజ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మావతి పాల్గొన్నారు.

జి.కొండూరులో..

జి.కొండూరు: వైఎస్సార్ జయంతి వేడుకలను జి.కొండూరులో వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం నిర్వహించారు. జి.కొండూరు పులివాగు పక్కన ఉన్న వైఎస్సార్ విగ్రహం, టమాటా మార్కెట్ వద్ద, జర్నలిస్ట్ కాలనీ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు నివాళులర్పించారు. కేకులను కట్ చేశారు. సినిమా హాలు సెంటర్లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు జక్రధరరావు, పీఏసీఎస్ చైర్మన్ రాంబాబు పాల్గొన్నారు.

ఎ.కొండూరులో..

ఎ.కొండూరు: మండలంలోని చీమలపాడు, రామచంద్రాపురం, పోలిశెట్టిపాడు, కోడూరు, రేపూడి, కంభంపాడు, ఎ.కొండూరు, గొల్లమందల తదితర గ్రామాల్లో శనివారం వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు, నివాళులర్పించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, జెడ్పీటీసీ భూక్య గనియా, వైఎస్సార్ సీపీ మండల యూత్ అధ్యక్షుడు చెన్నారావు, నాయకులు బ్రహ్మానందరెడ్డి, టి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ముసునూరులో..

ముసునూరు: పేదల గుండెలో దివంగత వైఎస్సార్ కొలువయ్యారని ఎంపీపీ ఆర్.కృష్ణకుమారి, జెడ్పీటీసీ సభ్యుడు డా.వరికూటి ప్రతాప్ పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నాగవల్లేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం మండలంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. కాట్రేనిపాడులో గ్రామ పార్టీ అధ్యక్షుడు కంబాల రాంబాబు, ముసునూరులో మాజీ సర్పంచ్‌లు ఆర్. గోపాలకృష్ణ, పి.కుటుంబరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

విస్సన్నపేటలో..

విస్సన్నపేట: సంక్షేమ పథకాల రూపంలో నేటికీ పేదల గుండెల్లో సుస్థిరంగా నిలిచిపోయిన మహానేత దివంగత సీఎం వైఎస్సార్ అని ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి అన్నారు. స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు కుటుంబరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు లోకేశ్వరరెడ్డి, సర్పంచ్ నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.



కంభంపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ నాగలక్ష్మి తదితరులు



ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లిలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



తిరువూరు మండలం మల్లేలలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి



గంపలగూడెం మండలం తునికిపాడులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



మైలవరంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు



జి.కొండూరులో కేకులు కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఘనంగా రైతు దినోత్సవం

ఏ.కొండూరు: మండలంలోని చీమలపాడు గ్రామ రైతు భరోసా కేంద్రంలో శనివారం వైఎస్సార్ జయంతి సందర్భంగా రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. జెడ్పీటీసీ భూక్య గనియా పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో..

రెడ్డిగూడెం: మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా మండలంలోని కూనపరాజుపర్వ, ముచ్చనపల్లి, శ్రీరామపురం, మద్దులపర్వ, అన్నేరావుపేట, రెడ్డిగూడెం, రంగాపురం, వెలగలగూడెం గ్రామాలలోని వైఎస్సార్ విగ్రహాలకు జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కర రెడ్డి, నాయకులు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



రెడ్డిగూడెంలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు విజయభాస్కరరెడ్డి తదిత



గొల్లపూడిలో నివాళులర్పిస్తున్న సురేష్ తదితర నాయకులు



నూజివీడు మండలం రేగుంటలో నివాళులర్పిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ కృష్ణంరాజు

గొల్లపూడిలో..

భవానీపురం(విజయవాడపశ్చిమ): మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పిలుపు మేరకు విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ కారంపూడి సురేష్ వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు.

రేగుంటలో..

నూజివీడు: యనమదల శివారు రేగుంటలో శనివారం వైఎస్సార్ జయంతిని జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో శీదర్ల శాంతకుమార్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం నూతన సబ్‌స్టేషన్

ఎమ్మెల్యే రక్షణనిధి



రిమోట్ నొక్కి సబ్‌స్టేషన్ పవర్ ఆన్ చేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

నర్మదానగరం(విస్సన్నపేట): రైతులకు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలనే లక్ష్యంతో నూతనంగా సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. మండలంలోని వేమిరెడ్డిపల్లి పంచాయతీ నర్మదానగరం గ్రామంలో రూ.2.70 కోట్ల తో నిర్మించిన సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. రైతుల శ్రేయస్సు కోసం వ్యవసాయానికి ఉచితంగా విద్యుతు ఇచ్చిన మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి రోజు నాడు గుర్తుండిపోవాలని సబ్‌స్టేషన్ ప్రారంభించినట్లు ఎమ్మెల్యే అన్నారు. అనంతరం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి నివాళులర్పించారు. ఏఎంసీ చైర్మన్ నాగనర్సిరెడ్డి, విస్సన్నపేట, తిరువూరు జెడ్పీటీసీ సభ్యులు లోకేశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డి, ఎంపీపీ మెర్సీవనజాక్షి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

■ వ్యాధి నిరోధక టీకాల పంపిణీ

చాట్రాయి: వ్యాధి నిరోధక టీకాలను పారదర్శకంగా పంపిణీ చేయాలని ఏలూరు జిల్లా వైద్యాధికారి డి.ఆశ పేర్కొన్నారు. మండలంలోని పర్వతాపురంలో నిర్వహిస్తున్న వ్యాక్సిన్ పంపిణీని ఆమె శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాక్సిన్ ఎంత మందికి వేశారని ఆరా తీశారు. బూరుగుగూడెంలో వెల్‌నెస్ సెంటర్, చాట్రాయి పీహెచ్‌సీ కేంద్రంలో వ్యాక్సిన్ స్టోర్ రూముని ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు శ్రీనివాసరెడ్డి, సీహెచ్‌ఓ ఫణికుమార్ పాల్గొన్నారు.

■ ఆరోగ్యవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి

మైలవరం: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్యవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు సూచనల మేరకు మైలవరం పంచాయతీ ఏరియాలో జాతీయ రహదారికి ఇరువైపులా, సర్కిల్స్‌లోను శనివారం ఎంపీపీ ప్రసన్నరాణిస్వామి, సర్పంచ్ గరికపాటి మంజుభార్గవి, జెడ్పీటీసీ సభ్యులు ఎస్.తిరుపతిరావు మొక్కలు నాటారు. ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

■ వైఎస్సార్ స్ఫూర్తితో సంక్షేమ పథకాలు

ఇబ్రహీంపట్నం: వైఎస్సార్ స్ఫూర్తితో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలోనే ముందున్నారని జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ గౌస్‌మోహిద్దీన్ అన్నారు. ముస్లిం మైనార్టీ సంక్షేమ పథకాల ప్రచారంలో భాగంగా హర్ దిల్‌మే వైఎస్సార్ కార్యక్రమం తూర్పు ఇబ్రహీంపట్నం మసీదు వద్ద శనివారం జరిగింది. పథకాల గణాంకాలు ముస్లిం పెద్దలకు వివరించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌కు అండగా నిలవాలన్నారు. షేక్ బడేమియా, ఇక్బాల్, మసీదు అధ్యక్షుడు అన్వర్, జాన్‌సైదా పాల్గొన్నారు.

■ పోటీతత్వం అలవరచుకోవాలి

తిరువూరు: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవరచుకోవాలని తిరువూరు వాహినీ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు అన్నారు. కళాశాలలో ఎంబీఏ విద్యార్థులు శనివారం నిర్వహించిన యునైట్ ఫెస్టా 2023 కార్యక్రమంలో ఆయన పలు సూచనలిచ్చారు. కళాశాల కంటే సమాజంలో నేర్చుకునేదే విద్యార్థి భవిష్యత్తుకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ నాగేంద్రబాబు, కరస్పాండెంటు నాగేశ్వరరావు, కార్యదర్శి సుబ్రహ్మణ్యం,ఎంబీఏ విభాగాధిపతి పాపారావు పాల్గొన్నారు.

■ పాడిరైతు కుటుంబానికి ఆర్థిక సాయం

గానుగపాడు(తిరువూరురూరల్): మండలంలోని గానుగపాడులో ఇటీవల మృతిచెందిన పాడిరైతు వేమిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కుటుంబానికి క్షీరబంధు పథకం కింద రూ.50వేల చెక్కును కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యురాలు బోయపాటి సుశీల శనివారం అందజేశారు. ట్రస్ట్ బోర్డు మెంబర్ పల్నాటి సత్యనారాయణ, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాధ్యక్షుడు బడేబాబు పాల్గొన్నారు.

■ అపూర్వ సమ్మేళనం

భవానీపురం(విజయవాడపశ్చిమ): విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శ్రీపోసాని నరసింహారావు చౌదరి హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం జరిగింది. ఇందుకు రూరల్ మండలం గుంటుపల్లిలోని సీఏ కన్వెన్షన్ సెంటర్ వేదికగా నిలిచింది. గొల్లపూడిలోని శ్రీపోసాని నరసింహారావు చౌదరి హైస్కూల్ 1983–84 బ్యాచ్ ఎస్ఎస్‌సీ విద్యార్థుల సమావేశం పూర్వ విద్యార్థి, ఎన్ఆర్ఐ చిగురుపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది.
ఈ వేడుకలను పూర్వ విద్యార్థులు బొర్రా తిరుపతిరావు, అబ్దుల్ ఖాదర్, రాజేంద్ర, మోషే సమన్వయం చేశారు.

■ అవినీతి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం

నూజివీడు: అవినీతి రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా ఆమ్ ఆద్మీ పార్టీ దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్కే పట్టెం పేర్కొన్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ నూజివీడు నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా లింగాల సౌజన్య, కో–కోఆర్డినేటర్‌గా లింగాల శేఖర్ బాధ్యతలు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూజివీడులో ఆయన మాట్లాడుతూ అన్ని నియోజకవర్గాల్లో 2024 ఎన్నికల్లో ఆప్ పోటీ చేస్తుందని తెలిపారు.